## మాదిగల సాంస్కృతిక ర్యాలీకి తరలిరండి





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కొసం

ఖమ్మం

గురువారం 30 జనవరి 2025





- సంస్కృతి , సంప్రదాయాలను కాపాడుకోవాలి
- ఖమ్మం డీఈవో సోమశేఖర శర్మ
- కూసుమంచి ఉన్నత పాఠశాలలో అట్టహాసంగా
- గిరిజన విద్యార్థుల సాంస్కృతిక సమ్మేళనం

# గిరిజన సంస్కృతి అద్భుతం

గిరిజన సంస్కృతి,సంప్రదాయం అద్భుతమని విద్యార్థులు కళ్లకు కట్టినట్లు వివరించారని సమగ్ర శిక్ష రాష్ట్ర జీసీడీవో డాక్టర్ శిరీష అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో జరిగిన గిరిజన విద్యార్థుల సంస్కృతి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత ముఖ్య అతిథులు సమగ్ర శిక్ష రాష్ట్ర జీసీడీవో(గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) డాక్టర్ శిరీష, ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి సోమ శేఖర శర్మలను విద్యార్థులు గిరిజన సంప్రదాయంలో డప్పు చప్పుల్లతో ఘనంగా ఆహ్వానించారు. విద్యార్థులు గీసిన చిత్రాలు, వంటకాల ప్రదర్శన జీసీడీవో డాక్టర్ శిరీష ప్రారంభించారు. అనంతరం తిలకించి విద్యార్థులను అభినందించారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో
# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



## పులిగుండల ప్రాజెక్టు కు
# సందర్శకులు పెంచేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రకృతి సోయగంతో కనువిందు చేస్తున్న పులిగుండల ప్రాజెక్టు ఎకో టూరిజంను ఫిబ్రవరి నుండి ప్రారంభానికి సన్నాహాలు
- అడవులను, ప్రాణవాయివు ఇచ్చే ప్రకతిని మనం కాపాడుకోవాలి
- అడవి మార్గంలో కాలినడకన పులిగుండల ప్రాజెక్టు ను సందర్శించిన జిల్లా కలెక్టర్



## బిల్డింగ్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి::

### జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**మెట్ పల్లి :** బిల్డింగ్ నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులకు ఆదేశించారు.బుధవారంపట్టణంలోని మినీ స్టేడియాన్ని గ్రౌండ్ ని క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్,ఆర్డీవో శ్రీనివాస్ కలిసి పరిశీలించారు.ఈ సంధర్భంగా స్టేడియం ఆవరణలోని ఆగిపోయిన బిల్డింగ్ నిర్మాణ పనులను పరిశీలించారు.నిర్మాణ దశలోనే ఆగిపోయిన బిల్డింగ్ లను సందర్శించి ఆగిపోయిన పనుల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.క్షేత్రస్థాయిలో బిల్డింగ్ లో ఉన్న చెత్త వ్యర్థాలను పిచ్చి మొక్కలను శుభ్రపరచాలని అధికారులకు ఆదేశించారు.అలాగే మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పలు రికార్డులను దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఆఫీస్కు వచ్చే ప్రజలకు ప్రజపాలన సేవ కేంద్రంలో కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వచ్చే దరఖాస్తులను నిరంతరం ప్రక్రియ కావున ఎప్పటికప్పుడు తీసుకోవాలని సూచించారు.అనంతరం మెట్ పెల్లి పట్టణంలోని పురపాలక సంఘంలోని డంపింగ్ యార్డ్ వైకుంఠధామంను కలెక్టర్ పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా సేకరించాలని సూచించారు.అలాగే వైకుంఠధామంలో పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని నీటి సదుపాయం కల్పించాలని ఆవరణలో ఉన్న వ్యర్థాలను వస్తువులను పూర్తిస్థాయిలో శుభ్రపరచాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, రెవిన్యూ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ల కెనాల్ భూసేకరన వేగవంతం చేయాలి

**సిద్దిపేట :** రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ రిజర్వాయర్ల డిస్ట్రిబ్యూషన్ కెనాల్ భూసేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్పరెన్స్ హాల్లో రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ రిజర్వాయర్ డిస్ట్రిబ్యూషన్ కెనాల్ భూసేకరణ ప్రక్రియ గూర్చి ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిజర్వాయర్ కెనాల్ గురించి పూర్తి వివరాలను కలెక్టర్ కి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి నీటిని పంపిణీ ప్రక్రియ కు సంబంధించిన మెజర్ కెనాల్ పనులు దాదాపు పూర్తయిన మైనర్ మరియు సబ్ మైనర్ కెనాల్ యొక్క భూసేకరణ ప్రక్రియ పూర్తి అయుతే జిల్లాలో ఆయకట్టు గణనీయంగా పెరిగే ఆస్కారం ఉందని తెలిపారు. భూసేకరణ అనేది ఆయా గ్రామాల్లో ఒక్కో కారణం చేత అడ్డంకులు ఎదురవుతున్నందున్న అన్ని విషయాలను నోట్ చేసుకుని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు పీల్డులో ఒక



ప్రక్కా ప్రణాలికతో వెళ్లాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కెనాన్ నిర్మించేందుకు కావలసిన భూసేకరణ వివిధ మండలాల వారీగా మండల రెవెన్యూ, ఇరిగేషన్ ఒక టీం గా ఏర్పడి ఆయా గ్రామాల్లో కాలువల భూసేకరణ వేగవంతంగా జరపాలి. కాలువలో వల్ల జరిగే ప్రయోజనాలను వివరిస్తూ భూసేకరణ జరపాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్యువెషన్, గీత, ఆర్డిఓ సదానందం, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో కూడా విద్యార్థులు రాణించాలి

**మేడ్చల్ :** చదువుతోపాటు పాటు క్రీడలను ప్రొత్సహించాలని, క్రీడలలో కూడా విద్యార్థులు రాణించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. బుధవారం హకీంపేట్ లోని తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ ను జిల్లా కలెక్టరు గౌతం



సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో రాకెట్ క్రీడలను ప్రవేశపెట్టి ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని స్కూల్ స్పెషల్ ఆఫీసర్ కు సూచించారు. టెన్నీస్, బ్యాడ్ మెంటన్, టేబుల్ టెన్నిస్ వంటి రాకెట్ క్రీడలను తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ లో స్పెషల్ ఆఫీసర్ కు కలెక్టరు సూచించారు. స్కూలులో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, వారికి విద్యతోపాటు క్రీడలను ఏవిధంగా నేర్పిస్తూన్నారని అడిగి తెలుసుకున్నారు. స్కూలులో గల విద్యార్థుల తరగతి గదులు, క్రీడల ప్రాక్టీస్ హాలులను, గ్రౌండ్స్, డైనింగ్ హాల్, కలియ తిరిగి పరిశీలించారు. విద్యార్థులకు అందించే మెనూ చార్టును పరిశీలించి మెను ప్రకారం విద్యార్థులను భోనజం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. క్రీడల ప్రాక్టీస్ హాల్ లో పరికరాలను పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసకున్నారు. ఓపెన్ గ్రౌండ్స్ లలో వీక్షకులకు సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రావు ప్రస్తుతం స్కూల్ లో 4 వతరగతి నుండి 12వ తరగతి వరకు 430 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రతి సంవత్సరం 40 మంది విద్యార్థులను అడ్మిషన్ తీసుకోవడం జరుగుతుందని కలెక్టరుకు తెలియజేసారు. ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు క్లాసులు జరుగుతాయని, ఉదయం సాయంత్రం క్రీడల ప్రాక్టీసు ఉంటుందని తెలిపారు. మెడికల్ రూంలో మెడికల్ ఆఫీసర్, మెడిసిన్, ఫిజియోథెరపి అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాయువజన క్రీడల అధికారి గోపాల్ రావు, స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్, మెడికల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

**-పురుషోత్తం నారగౌని**

**తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా కమిటీ ఎన్నిక.**

**తెలంగాణ మీడియా పాలసీ ప్రకటించాలి.**

**తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రభుత్వమే ప్రత్యక్షంగా ఇవ్వాలి**

**జనగామ, జనవరి 29 :** రాష్టరావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన చిన్న పత్రికలు ( స్థానిక పత్రికల ) సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన బుధవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడడం లోనూ అలాగే ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తున్న చిన్న పత్రికల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ప్రమాణాలు చేసినప్పటికీ ఒక్కటి అమలుకు నోచు కోలేదని వందలాది చిన్న పత్రికలు ఎమ్పనెల్మెంట్ లేక ప్రభత్వ ప్రకటనలు రాకపోవడంతో ఆయా పత్రికల యాజమాన్యాలు దుర్భర పరిస్థితి ఎరుకొంటున్నాయని వీటి గురించి అన్నీ విషయాలు స్పష్టంగా తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వీటిని ఆదుకొని తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే పట్టించుకుని, ఆర్థిక సహాయ ప్యాకేజీలను ప్రకటించాలని ఆయన కోరారు.

## పలు గ్రామాలను పరిశీలించిన ఎంపీ ఓ.



కారేపల్లి, జనవరి 29, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామాలను మండల పంచాయతీ అధికారి ఎం రవీంద్ర ప్రసాద్ బుధవారం ఆకస్మిదితంగా పరిశీలించారు. అందులో భాగంగా భా జూమల్లాయిగూడెం, పాటి మీద గుంపు, ఎర్రబోడు, బోటి తండా, గేటు రేలకాయలపల్లి, జయత్రాంతండా, రేలకాయలపల్లి, నాన్ నగర్ తండా గ్రామపంచాయతీలో వైకుంఠధామాన్ని, డబ్బింగ్ షెడ్డ, నర్సరీని పరిశీలించారు. నర్సరీలో సీడ్ డిబ్లింగ్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది. అనంతరం గ్రామాలలో వీధులను పరిశీలించి వీధుల వెంట శుభ్రత పాటించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు, ఈజీఎస్ ఈజీ సుధీర్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతలను తప్పనిసరిగా పాటించాలి

- వైరా ఎంవీఐ వరప్రసాద్..





తల్లాడ(వైరా), జనవరి 29 ( ప్రజా జ్యోతి న్యూస్):
వైరా నియోజకవర్గ కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా వాహనదారులకు బుధవారం ఓనర్స్, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్, ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర, పాల్గొని మాట్లాడుతూ వాహనదారులు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తోపాటు ఇన్సూరెన్స్ కలిగి ఉండి జాగ్రత్తలు పాటించాలని కోరారు. డ్రైవర్లు మత్తుపదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోని ట్రాఫిక్ రూల్స్ ను పాటించి ప్రమాదాలను నివారించాలని కోరారు. రోడ్ భద్రత మహోత్సవాలను జనవరి ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రేచర్ల రామారావు, వైస్ ప్రెసిడెంట్ ఉపేందర్, కోశాధికారి భాష, ప్రధాన కార్యదర్శులు రెడ్డి బోయిన శ్రీనివాసరావు, బందారు శ్రీను, రేసర్ల విశ్వనాథ్, డ్రైవర్స్ ఓనర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

### స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాజుపాలెం పాఠశాల విద్యార్థులకు

## స్టడీ మెటీరియల్,పరీక్ష ఫ్యాడ్లు పంపిణీ

మధిర ఆర్సి ప్రజా జ్యోతి



మండల పరిధిలోని రాజుపాలెం ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ మరియు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ సంస్థ కార్యదర్శి డాక్టర్ చల్లా కోటయ్య మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అదేవిధంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్రతి ఒక్క వ్యక్తి ఒక మొక్కను నాటాలని మత్తుమందుల వినియోగానికి అలవాటు పడవద్దని ప్రతి ఒక్కరూ పట్టుదలతో క్రమశిక్షణగా మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని సూచించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయిరాలు టి రత్నమ్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆ సంస్థ డైరెక్టర్ నాళ్ళ భానుచందర్ గారు పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబంధించి అనేక సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేమిడిచర్ల హెడ్మాస్టర్ కే శ్రీనివాసరావు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



పాలేరు నియోజకవర్గ శాసన సభ్యులు, తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సిఫారసు మేరకు ఖమ్మం రూరల్ మండల లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ చెక్కుల పంపిణీకి ముఖ్యఅతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. మొత్తం 70మంది లబ్ధిదారులకు రూ. 26లక్షల విలువైన చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు కోటి రమణ, పీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, నాగండ్ల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంతులు నాయక్, చిన్న కృష్ణారావు, వంగూరి రవి, నాయకులు మద్ది మల్లారెడ్డి, మద్ది వీరా రెడ్డి, కేతినేని వేణు, అజ్మీర అశోక్ నాయక్, వీరెల్లి అప్పారావు, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, రంజిత్ నాయక్, తోట వీరభద్రం, కుర్మారావు, గుడిచుట్టు వెంకన్న, ప్రతాపనేని రఘు, తమ్మినేని నవీన్, 60వ డివిజన్ కార్పొరేటర్ నిరంజన్, వీర్ల వెంకటేష్, తోట చిన్న వెంకటరెడ్డి, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, యాకుబ్, ప్రద్యుమ్న చారి, గునిగంటి సురేష్, బాణోతు రాములు, మలాది మల్లయ్య, కుర్రి హస్సేన్, సత్తి యాకయ్య, గోపి, వీరబాబు, రానేరు మురళి, వెంకట నారాయణ, మెండే వెంకటేష్ యాదవ్, ఉపేందర్, బాణోతు పాపా నాయక్, డీవీఆర్ బాబు, కాటయ్య, మోసిన్, సైదులు, ఇబ్రహీం, నూకరపు వెంకటేశ్వర్లు, గుడవర్తి సురేష్, వెంకన్న, చందా, మాలోతు భోజ్యా నాయక్, లింగా శ్రీనివాస్, వెంకట్రావ్, హరి, కోట వెంకటేశ్వర్లు, వినోద్, యర్రం శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల సాంస్కృతిక ర్యాలీకి తరలిరండి

-ఎమ్మార్పీఎస్ నాయకులు

కల్లూరు జనవరి 29(ప్రజా జ్యోతి):



ఎమ్మార్పీఎస్ కల్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన మాదిగల సాంస్కృతిక ర్యాలీకి మండలంలో ఉన్న ప్రతి మాదిగ యువకుడు సంకన డప్పుతో గురువారం సాయంత్రం 4 గంటలకు కల్లూరు పట్టణానికి చేరుకోవాలని కల్లూరు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు.బుధవారం కల్లూరు శాంతినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మండల సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలనే డిమాండ్ తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7 న తలపెట్టిన వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ అందుకు సంఘీభావంగా కల్లూరు పట్టణంలో మాదిగల సాంస్కృతిక ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.గడిచిన 30 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో ఎస్సీల్లో ఉన్నటువంటి 57 ఉప కులాలకు రాజ్యాంగ ఫలాలు అందాలని ఉద్యమం చేస్తున్న సంగతి యావత్ సమాజానికి తెలుసు అన్నారు.కల్లూరులో జరిగే మాదిగల సాంస్కృతిక ర్యాలీకి పలు రాజకీయ పార్టీల నేతలు, పలు కుల సంఘాల నాయకులు, పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. అనంతరం శాంతినగర్ ఎమ్మార్పీఎస్ కమిటీకి రూ.4 వేలు విలువగల డప్పులు కీ. శే.యంగల లాలయ్య కోటమ్మ మెమోరియల్ తరుపున వారి కుటుంబ సభ్యులు కమిటీ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొక్క వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి పుల్లారావు,కొత్తపల్లి వెంకటేశ్వర్లు,కొండూరు కిరణ్ కుమార్,ఖమ్మంపాటి నాగేశ్వరరావు,కొరకొప్పు ప్రసాద్, ఖమ్మంపాటి బాబురావు,మాతిపోగు రాము, సంగెపు రామకృష్ణ, ఆదూరి కిరణ్ కుమార్,యంగల సురేష్, ఖమ్మంపాటి రమేష్,మోదుగు రమేష్,కనకపూడి జయరాజు, మల్లాది బసవయ్య,ఖమ్మంపాటి అప్పారావు,కిన్నెర యాకోబు,యంగల రాము,వేల్పుల వరదయ్య,రావూరి శ్రీను,రావూరి యోహాను,చెరుకుపల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతి అద్భుతం

## సమగ్ర శిక్ష రాష్ట్ర జీసీడీవో డాక్టర్ శిరీష

-సంస్కృతి , సంప్రదాయాలను కాపాడుకోవాలి
-ఖమ్మం డీఈవో సోమశేఖర శర్మ
-కూసుమంచి ఉన్నత పాఠశాలో అట్టహాసంగా
-గిరిజన విద్యార్థుల సాంస్కృతిక సమ్మేళనం

పాలేరు జనవరి29 ప్రజా జ్యోతి

గిరిజన సంస్కృతి,సంప్రదాయం అద్భుతమని విద్యార్థులు కళ్లకు కట్టినట్లు వివరించారని సమగ్ర శిక్ష రాష్ట్ర జీసీడీవో డాక్టర్ శిరీష అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో జరిగిన గిరిజన విద్యార్థుల సంస్కృతి సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తొలుత ముఖ్య అతిథులు సమగ్ర శిక్ష రాష్ట్ర జీసీడీవో(గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్) డాక్టర్ శిరీష, ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి సోమ శేఖర శర్మలను విద్యార్థులు గిరిజన సంప్రదాయంలో డప్పు చప్పుల్లతో ఘనంగా ఆహ్వానించారు. విద్యార్థులు గీసిన చిత్రాలు, వంటకాల ప్రదర్శన జీసీడీవో డాక్టర్ శిరీష ప్రారంభించారు. అనంతరం తిలకించి విద్యార్థులను అభినందించారు. తీజ్ వేడుకలను డీఈవో సోమశేఖర శర్మ ప్రారంభించారు. తమ సంప్రాదాయం ప్రకారం ప్రత్యేక బుట్టల్లో గోధుమలను వేసి పెంచిన తీజ్ బుట్టలను ఎత్తుకొని విద్యార్థుల చేసిన నృత్యాలు అలరించాయి. విద్యార్థులతో కలిసి అధికారులు నృత్యాలు చేసి ఉత్సాహ పరిచారు. సేవాలాల్ మహరాజ్ వేషధారణ అందరిని ఆకట్టుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఎంఈవో రాయల వీరస్వామి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జీసీడీవో డాక్టర్ శిరీష మాట్లాడారు. రాష్ట్రంలోనే గిరిజన విద్యార్థులు ఎక్కువగా ఉన్న పాఠశాలలో ఈ కార్యక్రమానికి ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. చిత్రాలను, హస్త కళలు అద్భుతంగా ఉన్నాయని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. హస్తకళలు , చిత్రాల తయారీలో విద్యార్థులు, ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలకనుగుణంగా కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. మోక్షానంద్ అనే విద్యార్థి చిత్రాలను పరిశీలించి మెచ్చుకున్నారు. డీఈవో సోమశేఖర శర్మ మాట్లాడుతూ సంస్కృతి , సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. గిరిజన బిడ్డలు కూడా చదువులో రాణించి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు ఆశయాలను నెరవేర్చాలన్నారు. పాఠశాల







ప్రధానోపాధ్యాయులు,ఎంఈవో రాయల వీరస్వామి మాట్లాడుతూ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన బోధన జరుగుతుందన్నారు. గిరిజన డ్యాన్సులతో విద్యార్థులు ఉర్రూతలుగించారు. కోలాటం అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా జీసీడీవో ఎం తులసి, ఏఎంవో కేశవపట్నం రవికుమార్, సీఎంవో రాజశేఖర్,నేలపట్ల ప్రధానోపాధ్యాయులు బీవీ రామాచారి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ను దశలవారీగా సెమి రెసిడెన్షియల్ స్కూల్ గా మార్చాలి

-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల రెడ్డి
-కూసుమంచి మండలంలో ప్రచారం

పాలేరు జనవరి29 ప్రజా జ్యోతి

నాణ్యమైన ఉచిత విద్య అందించుటకు ప్రభుత్వ పాఠశాలల ను దశలవారీగా సెమి రెసిడెన్షియల్ స్కూల్ గా మార్చి, ప్రైవేటు పాఠశాలలను నిషేధించాలనే ప్రధాన ఉద్దేశంతో త్వరలో జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి తెలిపారు ఖమ్మం జిల్లాలో ప్రచారం నిర్వహించేందుకు వచ్చిన సందర్భంగా కూసుమంచిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. 2014లో స్పెషల్ టీచర్ల వివరాలను సేకరించిన ప్రభుత్వం 10 సంవత్సరాలు అయినప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2019 నుండి స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి పెన్షన్ బెనిఫిట్ కు వర్తింప చేసిందని, కానీ మన రాష్ట్రములో ఉన్న ఉపాధ్యాయ సంఘాలు కానీ, ఎమ్మెల్సీలు గాని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి పెన్షన్ కు బెనిఫిట్ కల్పించాలని ,317 జీవో వలన ఉపాధ్యాయ, ఉద్యోగులను స్థానిక జిల్లాల నుండి స్థానికేతర ప్రాంతాలకు బదిలీ చేసినప్పటికీ ఎవరు పట్టించుకోలేదని, దీని మూలంగా దాదాపు 20 మంది ఉపాధ్యాయులు హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు గానీ, ఉపాధ్యాయ సంఘాలు గాని ఉపాధ్యాయ విద్యా సంక్షేమానికి పాటు పడక పోవడం మూలంగా విద్యార్థి దశ నుండి ఉద్యమాలలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయుడిగా ఏపీటీఎఫ్, టి పి టి ఎఫ్ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర కార్యదర్శిగా కూడా పని చేశానని, పదవి విరమణ పొందినప్పటికీ ఉపాధ్యాయ ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటున్నట్లు వివరించారు. అందుకే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేయాలని అధ్యాపక, ఉపాధ్యాయ, తెలంగాణ ఉద్యమకారుల మద్దతో పోటీ చేస్తున్నానని. ఐదు సంవత్సరాలు పనిచేసిన ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే, ఎంపీలకు పెన్షన్ మంజూరు చేస్తున్నప్పటికీ 30 సంవత్సరాలకు పైగా



ప్రజలకు సేవ చేస్తున్న ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వకపోవడం చాలా విచారకరమన్నారు. సి పి ఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ కొనసాగించాలని. మధ్యాహ్న భోజనం వలన ప్రధానోపాధ్యాయులు బోధనకు దూరమవుతున్నారని, వారికి అకాడమిక్ పని మాత్రమే ఉండాలి, మధ్యాహ్నం భోజనానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు ఒకటో తేదీ కాకుండా 17 - 20 తేదీలలో వేతనాలు చెల్లిస్తున్నారు . జీరో వన్ జీరో పద్దు పై మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని , ఎయిడెడ్, గురుకుల, కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లింపు జరగాలి సమగ్ర శిక్ష ఉద్యోగు లందరినీ రెగ్యులర్ చేయాలి ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. విద్యావ్యవస్థను పూర్తిగా ఒకే బోర్డు క్రిందికి తీసుకురావాలి. గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను క్లియర్ చేయాలని , ఈ - కుబేర్ వ్యవస్థను రద్దు చేస్తూ ట్రెజరీ డిపార్ట్మెంట్ ద్వారా బిల్లులను క్లియర్ చేసే పాత విధానాన్ని పునరుద్ధరించి, ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారము నకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండెబోయిన నాగేశ్వరరావు, కాట్ల జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

-కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు. వాణి



పాలేరు జనవరి29 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలంలోని కొత్తూరు, ఎర్రగడ్డ తండా, దుబ్బ తండాలోని వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో అక్కడ అగ్గి తెగులు గమనించడం జరిగిందని దీని నివారణకు గాను, ట్రైసైక్లోజోల్ం మాంకోజెబ్ 2.5 గ్రా లేదా ఐసోప్రోతయోలిన్ 1.5 మి. లి లేదా కాసుగామైసిన్ 2.5 మి.లి, లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. అదేవిధంగా ఆకుముడత పురుగు నివారణకు ఎసిఫేట్ లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా ఫ్యూబెండమైడ్ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ వంటి మందులను వాడాలి. అదేవిధంగా వరిలో ఆకు చుట్టు పురుగు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. ఈ పురుగుని గమనించినట్లయితే సస్యరక్షణలో భాగంగా తొలిదశలో ఏసిఫెట్ 1.5 గ్రా లేదా కార్టప్ హైడ్రాక్లోరైడ్ 2గ్రా లేదా క్లోరంట్రానిలిప్రోల్ 0.3 మి.లి లేదా ఫ్లబెండియామైడ్ 0.25 గ్రా లేదా 0.1 మి.లి , లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అనంతరం అధిక మోతాదులో నత్రజని ఎరువుల వాడకం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలేరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మానస రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బుర్రా మహేష్ కుటుంబాన్నిపరామర్శించిన కూరాకుల నాగభూషణ యాదవ్



పాలేరు జనవరి29 ప్రజా జ్యోతి

ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి మండల పరిధిలోనిచేగోమ్మ నివాసి బుర్ర మహేష్ కుటుంబాన్ని మాజీ డిసిసి చైర్మన్, తెలంగాణ యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరాకుల నాగభూషణం యాదవ్ పరామర్శించి మహేష్ చిత్ర పటానికి పుష్పంజలి తో నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మరణించినా కూడా తన అవయవదానంతో అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులను బతికించి తను అందరికీ స్ఫూర్తిగా నిలిచాడని,ఇటువంటి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని అండగాఉండాలనికోరారు. ప్రస్తుతం బుర్ర మహేష్ తండ్రిబుర్రా వెంకన్న ఆరోగ్యంతో బాధపడుతూ, వారి కుటుంబం కూడా ఆర్థికంగా చితికిపోయిందని ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులుపగడాల నాగరాజు యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి, మాజీ వైరా మార్కెట్ చైర్మన్ గుమ్మా రోశయ్య యాదవ్, తెలంగాణ యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్ , మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్, చేగమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీనివాస్ యాదవ్, యాదవ్ సంఘం మండల నాయకులు దాసరి వెంకన్న యాదవ్, మక్కపల్లి రామకృష్ణ యాదవ్, భారీ సురేష్ యాదవ్, శీలం లచ్చయ్య యాదవ్, గడ్డం గంగయ్యయాదవ్ , బాలిన శ్రీశైలంయాదవ్ , కన్నెబోయిన బాబు, ఆడెపు వీరభద్రం, మల్లెబోయిన లింగయ్య యాదవ్, బత్తుల వీరాస్వామి, రాంపూడి వెంకన్న, రామాలింగం, బుర్రా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# వేయ్యి గొంతులు - లక్ష డప్పులు

-వర్గీకరణ అమలకు ఉద్యమిద్దాం

-ఫిబ్రవరి 7న హైదరాబాద్ లోబహిరంగ సభను విజయవంతం చేయండి

- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడి కత్తుల. ఈదయ్య

-జీళ్ళచెర్వు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శిగా గోపి రవి, గోపి శంకర్ ఏకగ్రీవ ఎన్నిక





పాలేరు జనవరి 29 ప్రజా జ్యోతి

30 ఏళ్లుగా సాగుతున్న ఎమ్మార్పీఎస్ఉద్యమ ఫలితంగా సుప్రీంకోర్టు వర్గీకరణ అమలుకు సానుకూలంగా తీర్పు లభించిందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పగిడి కత్తుల. ఈదయ్య అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర మాదిగ జాతి బిడ్డల లక్ష డప్పులు వేల గొంతులో కార్యక్రమములో భాగంగా జీళ్ళచెర్వు గ్రామంలో ప్రచారం చేసేందుకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కూసుమంచి మండల పరిధిలోని జీళ్ళచెర్వు గ్రామంలో బుధవారం గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా నాయకులు పగిడి కత్తుల. ఈదయ్య, పులిపాటి.వెంకన్న, మండల నాయకులు గోపి. జానకి రాములు, కొండ ఉపేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు గోపి జానకి రాములు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం జీళ్ళచెర్వు గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ వివరాలు. గౌరవ అధ్యక్షుడిగా గోపి హరినాథ్, గౌరవ సలహాదారుడుగా చిన్న పొంగు. వెంకన్న, జీళ్ళచెర్వు గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా గోపి. రవి, అధికార ప్రతినిధిగా గోపి వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా గోపి. శంకర్, ఉపాధ్యక్షులుగా కొండా. వెంకన్న, గోపి ప్రభుదాస్, కార్యదర్శిగా గోపి. ప్రవీణ్ ,కోశాధికారిగా గోపి. ముత్తయ్య, కమిటీ సభ్యులుగా గోపి లక్ష్మయ్య, గోపి నరేష్, గోపి రోశయ్య, గుద్దటి భీష్మ, గోపి హరినాథ్, చిన్న పొంగు శ్రీను, గోపి సింహాద్రి, గోపి రాంబాబు, కత్తి ఉపేందర్, గోపి శంకర్ జీళ్ళచెర్వు ఎస్సీ కాలనీ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పీఠం భారతీయ జనతా పార్టీ దే భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పర్యటించిన పొంగులేటి సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వనాయకుడు మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి ఢిల్లీ నగరంలో కూడా జరగాలని దానికి డబల్ ఇంజన్ సర్కార్ కు అవకాశం ఇవ్వాలని ఓటర్లను కోరారు ఈ అవినీతి అరవింద్ కేజ్రీవాల్ ను గద్దె దించండి డబల్ ఇంజన్ సర్కార్ తోటే అభివృద్ధి ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయం ఖాయం డిల్లీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతాపార్టీ జంగాపురా అసెంబ్లీ అభ్యర్థి తార్వేందర్ సింగ్ ఎన్నికల ప్రచారంలో భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహా ఇన్చార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.



# పులిగుండల ప్రాజెక్టు కు సందర్శకులు పెంచేలా చర్యలు



-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-ప్రకృతి సోయగంతో కనువిందు చేస్తున్న పులిగుండల ప్రాజెక్టు ఎకో టూరిజంను ఫిబ్రవరి నుండి ప్రారంభానికి సన్నాహాలు

-అడవులను, ప్రాణవాయివు ఇచ్చే ప్రకతిని మనం కాపాడుకోవాలి

-అడవి మార్గంలో కాలినడకన పులిగుండల ప్రాజెక్టు ను సందర్శించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పచ్చని అడవి, ఆహ్లాదకరమైన వాతావరణంలో కనువిందు చేస్తున్న పులిగుండాల ప్రాజెక్టు ను ఎకో టూరిజం ప్రాంతంగా ఫిబ్రవరి నుండి ప్రారంభించేందుకు చర్యలు చేపట్టుతున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, సత్తుపల్లి డివిజన్ తల్లాడ పరిధిలోని కనకగిరి రిజర్వ్ ఫారెస్ట్ పులిగుండల ప్రాజెక్ట్ ను ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పరిశీలించారు. సుమారు 5 కిలోమీటర్లు అడవిమార్గం గుండా కాలినడకన గుట్ట పైకి ఎక్కి పులిగుండాలను కలెక్టర్ సందర్శించారు. ఎకో టూరిజం ప్రణాళికలో భాగంగా కలెక్టర్ కమాండర్ జీపులో ప్రయాణించి పచ్చని సోయగంతో ఉన్న అటవీని సంరక్షిస్తూ ఇక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితులు ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ కోసం మొత్తం ఏరియాని పరిశీలించారు. పాలపిట్ట ఓరియల్ టవర్ ఎక్కి బైనాక్యులర్ ద్వారా చుట్టుపక్కల ఏరియల్ వ్యూ కలెక్టర్ చూశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు, చెరువు, గుట్టల నుండి జాలూవారే నీళ్ల తో అడవిని పర్యాటక రంగంగా అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఆర్యోగమనే సంపద వస్తుందని అన్నారు. రానున్న తరాలకు పర్యాటక ప్రాంతంగా తీసుకొని వచ్చి ప్రకృతిని కాపాడుతూ, అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రకృతిని కాపాడుకోలేక మనకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, దానిని నివారించేందుకు అభివృద్ధి చేపట్టామన్నారు.



పులిగుండల ప్రాజెక్టు లో ఆహోద్లం పంచే విధంగా సౌకర్యాలు ఏర్పాటు చేసి సందర్శకులను ఆకర్షించేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.



పర్యాటకుల కోసం చెరువులో బోటింగ్, వసతి కాటెజ్ లు, భోజనం, త్రాగునీరు వసతులను కల్పిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ కుటుంబం, పిల్లలతో సందర్శించి ఆనందంగా గడిపేలా కార్యక్రమం తయారు చేస్తామని అన్నారు. చెరువులో సంచరించే పక్షులు, పులిగుండల చరిత్ర చెప్పే విధంగా వినూత్న కార్యక్రమాల నిర్వహణకు గైడ్ లు కూడా అందుబాటులో ఉంటారని అన్నారు. పిల్లలకు సైక్లింగ్, ఓపెన్ జిమ్, అడ్వెంచర్ యాక్టివిటీస్ వంటివి అభివృద్ధి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, అటవీ అభివృద్ధి అధికారిణి మంజుల, అటవీ రేంజ్ అధికారి జి. నాగేశ్వరరావు, అటవీశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టి పి టి ఎఫ్ పూర్వపు రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డి ని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించండి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నాణ్యమైన ఉచిత విద్య అందించుటకు ప్రభుత్వ పాఠశాలల ను దశలవారీగా సెమి రెసిడెన్షియల్ స్కూల్ గా మార్చి, ప్రైవేటు పాఠశాలలను నిషేధించాలని ప్రధాన ఉద్దేశంతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో పాల్గొంటున్నాం. 2014లో స్పెషల్ టీచర్ల వివరాలను సేకరించిన ప్రభుత్వం 10 సంవత్సరాలు అయినప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2019 నుండి స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి పెన్షన్ బెనిఫిట్ కు వర్తింప చేసినది, కానీ మన రాష్ట్రములో ఉన్న ఉపాధ్యాయ సంఘాలు కానీ, ఎమ్మెల్సీలు గాని పట్టించుకున్న దాఖలాలు లేవు. స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేసి పెన్షన్ కు బెనిఫిట్ కల్పించాలని ,317 జీవో వలన ఉపాధ్యాయ, ఉద్యోగులను స్థానిక జిల్లాల నుండి స్థానికేతర ప్రాంతాలకు బదిలీ చేసినప్పటికీ ఎవరు పట్టించుకోలేదు దీని మూలంగా దాదాపు 20 మంది ఉపాధ్యాయులు హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోయిన విషయం తెలిసినదే, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు గానీ, ఉపాధ్యాయ సంఘాలు గాని ఉపాధ్యాయ విద్యా సంక్షేమానికి పాటు పడక పోవడం మూలంగా విద్యార్థి దశ నుండి ఉద్యమాలలో పాల్గొన్నాను ఉపాధ్యాయుడిగా ఏపీటీఎఫ్, టి పి టి ఎఫ్ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర కార్యదర్శిగా కూడా పని చేసినాను పదవి విరమణ పొందినప్పటికీ ఉపాధ్యాయ ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటున్నాను అందుకే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేయాలని అధ్యాపక, ఉపాధ్యాయ, తెలంగాణ ఉద్యమకారుల మద్దతో పోటీ చేస్తున్నాను . ఐదు సంవత్సరాలు పనిచేసిన ప్రజా ప్రతినిధులకు ఎమ్మెల్యే, ఎంపీలకు పెన్షన్ మంజూరు చేస్తున్నప్పటికీ 30 సంవత్సరాలకు పైగా ప్రజలకు సేవ చేస్తున్న ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వకపోవడం చాలా విచారకరం సి పి ఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ కొనసాగించాలి. మధ్యాహ్న భోజనం వలన ప్రధానోపాధ్యాయులు బోధనకు దూరమవుతున్నారు వారికి




అకాడమిక్ పని మాత్రమే ఉండాలి, మధ్యాహ్నం భోజనానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు వేతనాలు ఒకటో తేదీ కాకుండా 17 - 20 తేదీలలో వేతనాలు చెల్లిస్తున్నారు . జీరో వన్ జీరో పద్దు పై మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని , ఎయిడెడ్, గురుకుల, కేజీబీవీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయు లందరికీ జీరో వన్ జీరో పద్దు ద్వారా వేతనాలు చెల్లింపు జరగాలి సమగ్ర శిక్ష ఉద్యోగు లందరినీ రెగ్యులర్ చేయాలి ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులు మంజూరు చేయాలి. విద్యావ్యవస్థను పూర్తిగా ఒకే బోర్డు క్రిందికి తీసుకురావాలి. గత సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను క్లియర్ చేయాలని , ఈ - కుబేర్ వ్యవస్థను రద్దు చేస్తూ ట్రెజరీ డిపార్ట్మెంట్ ద్వారా బిల్లులను క్లియర్ చేసే పాత విధానాన్ని పునరుద్ధరించి, ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలతో కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పరిష్కారము నకు కృషి చేస్తాము అని అన్నారు . ఈ కార్యక్రమంలో పన్నాల గోపాల్ రెడ్డి , గుండెబోయిన నాగేశ్వరరావు , కాట్ల జగన్నాథం , సుభాని షేక్ తదితరులు పాల్గొన్నారు .

# దళితుల పెద్దన్న నారపోగు వెంకట్

**- తల్లాడ మండలానికి 1,80 లక్షలు అందజేత..**



**తల్లాడ, జనవరి 29 (ప్రజా జ్యోతి న్యూస్):**

ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాదులో తలపెట్టిన వేల గొంతులు, లక్ష డప్పుల బహిరంగ సభకు సర్పంచుల పోరం సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారపోగు వెంకట్ తన సహకారాలను అందించారు. బుధవారం తల్లాడ మండలంలో ఉన్న అన్ని గ్రామాలకు 5వేలు చొప్పున పంపిణీ చేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్, జిల్లా నాయకులు దారెల్లి వెంకటేశ్వరరావు సమక్షంలో ఆ గ్రామాల బాధ్యులకు అందించారు. ఈ సందర్భంగా వెంకట్ ను ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ప్రతి గ్రామం నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి హైదరాబాదు దద్దరిల్లేలా సభ గిన్నిస్ రికార్డుల్లో నమోదు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

# దేశంలోనే ప్రథమంగా వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం

**- తల్లాడలో కాంగ్రెస్ నేత నారపోగు వెంకట్..**

**తల్లాడ, జనవరి 29 (ప్రజా జ్యోతి న్యూస్):**





ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత , ఆరోగ్యశ్రీ రూపకర్త మందాకృష్ణ మాదిగ పిలుపునిచ్చిన లక్ష డప్పులు.. వేల గొంతులు బహిరంగ సభకు నా పూర్తి సహకారం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నేత, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ అన్నారు. బుధవారం ఖమ్మంజిల్లా తల్లాడలో ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు ఏపూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన లక్ష డప్పులు.. వేల గొంతుల ర్యాలీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుప్రీంకోర్ట్ తీర్పు ఇచ్చిన వెంటనే దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే ముందుగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణకు అనుకూలంగా మాట్లాడారని గుర్తు చేశారు. కొన్ని శక్తులు అడ్డుపడుతున్నప్పటికీ వర్గీకరణ జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణకు అన్ని వర్గాల ప్రజలు, మేధావులు అనుకూలంగా ఉన్నారన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఈ బహిరంగ సభకు వెళ్లేందుకు తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇస్నేపల్లి అశోక్ మాదిగ, ఖమ్మం జిల్లా నాయకులు దారెల్లి వెంకటేశ్వరరావు మాదిగ, మాగంటి శ్రీనివాసరావు మాదిగ, ఎక్కిరాల నాగేశ్వరరావు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పల్లెపు వెంకమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన

**- బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మాజీ కార్పొరేటర్ తోట రామారావు**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక 48వ డివిజన్ నివాసం ఉంటున్న స్వాతంత్ర సమరయోధులు పల్లెపు భూమయ్య సతీమణి పల్లేపు వెంకమ్మ మృతిపై బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాజీ కార్పొరేటర్ తోట రామారావు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ పార్థివ దేహం పై పుష్పగుచ్ఛంతో నివాళులర్పించి భర్త భూమయ్య కి మనోధైర్యాన్ని కలిపిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది. ఈ విషాదకరమైన కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ సభ్యుడు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, మైనారిటీ నాయకులు షేక్ బాబా, డివిజన్ బాధ్యుడు కిషన్ నాయక్, నిమ్మల నవీన్, ఆకుల సత్యం, శేఖర్, టైలర్ శీను, బాబి, కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థికి హార్దిక సాయం




**కల్లూరు జనవరి 29(ప్రజా జ్యోతి):**

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని శాంతినగర్ కాలనీకి చెందిన నల్లగట్ల కిషోర్,జ్యోతిల కుమార్తె దివ్య సాయి మహతి కి ఇటీవల వనపర్తి జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించినప్పటికీ ఆర్థిక పరిస్థితి బాగలేక ఇబ్బంది పడుతుండగా స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేస్తున్న పలు కార్యక్రమాలను చూసి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావునీ కలవడంతో వారి ఆర్థిక పరిస్థితిని దాతలకు వివరించారు.ఫౌండేషన్ దాతలు స్పందించి రూ. 1లక్ష 28 వేల రూపాయల విలువ గల చెక్కును ఫౌండేషన్ ప్రతినిధి బి.సీతరత్న కుమారి ద్వారా విద్యార్థి తల్లిదండ్రులకు అందించడం జరిగింది.విద్యార్థినీ చదువుల్లో మంచిగా రాణించాలని తెలియచేశారు.ఈ కార్యక్రమంలోని విద్యార్థి తల్లిదండ్రులుతో పాటు శాంతినగర్ కమ్యూనిటీ వాసులు కలిసి స్ఫూర్తి ఫౌండేషన్ దాతలకు కృతజ్ఞతలు చేశారు.

## గ్రామీణ వైద్యుల మండల కమిటీ ఎన్నిక



**కారేపల్లి, జనవరి 29, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల గ్రామీణ వైద్యుల సహాయక సంఘ సమావేశం బుధవారం మండల పరిధిలోని ఉసిరికాయల పెల్లి గ్రామములో సహాయక సంఘ వ్యవస్థాపకులు దమ్మాలపాటి శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా సంఘం అధ్యక్షులు బివి రావు హాజరైనారు. ఆయన సమక్షంలో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా గండమాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఊరుగొండ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా సిలువేరు రమేష్, కోశాధికారి తాత కోటేశ్వరరావు, ప్రచార కార్యదర్శి ఎస్కే రఫీ, కే బాబురావు, సహాయ కార్యదర్శులుగా పి. లక్ష్మణ్, యం. వేణు, జిల్లా ఎగ్జిక్యూటివ్ గా దుద్దుకూరి సుమంత్ లను ఏ విధంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు గండమాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల గ్రామీణ వైద్యుల సహాయక సంఘం అధ్యక్షులుగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సభ్యులకు, మండల పరిధిలోని వైద్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు, నాశక్తివంచన లేకుండా గ్రామీణ వైద్యుల సంక్షేమ కోసం పాటుపడతానని ఆయన పేర్కొన్నారు.

## ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసిన

# ట్రాఫిక్ పోలీసులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ భద్రతా నియమాలను పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించగలమని ప్రజలలో చైతన్యం నింపిన ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులను ట్రాఫిక్ ఏసీపీలు శ్రీనివాసులు అభినందించారు. నెహ్రూ యువ కేంద్రం, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నగరంలో ఉత్సాహంగా వారం రోజుల పాటు అవగాహన కల్పించిన విద్యార్థులకు ఉమెన్స్ కాలేజీలో ఏర్పాటు చెసిన కార్యక్రమంలో ప్రశంస పత్రాలు అందజేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, అలాగే మద్యం తాగి వాహనం నడపరాదని, ఫోర్ వీలర్స్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, అలాగే అత్యవసర వాహనాలకు దారి ఇవ్వాలని, ఎవరికైనా ఆక్సిడెంట్ అయిన వెంటనే అక్కడ ఉన్న వారు గాయపడిన వారిని హాస్పిటల్ కి పంపించి చికిత్స చేయించవలెనని పోలీసులకు లేదా 108కు సమాచారం ఇవ్వాలని అన్నారు. వేగం ను తగ్గించుకోవాలని, ఆటో లో ఎక్కువ మంది ప్యాసింజర్ లో నింపుకోకూడదని, రాత్రి వేళలో నిద్ర వచ్చినట్లయితే పార్కింగ్ ఏరియా లో వాహ్నాన్ని పెట్టి నిద్రపోవాలని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, ఆర్ ఐ సాంబశివరావు, ఎం బి ఐ వెంకట రమణ, ఏ ఎం బి ఐ స్వర్ణలత, ఎస్సై రవి, నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రామ్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్, కాలేజ్ ప్రిన్సిపల్ డా,,పద్మావతి, ఎన్ ఎస్ ఎస్ పీఓలు రామకుమార స్వామి, శ్యామలదేవి, షారుఖ్ ఇమ్రాన్ పాల్గొన్నారు.









## రోడ్డు భద్రత సూచనలు పాటించాలి

**-ఎస్ ఐ ఎన్, రాజారాం.**



**కారేపల్లి, జనవరి 29, ప్రజా జ్యోతి:**

ప్రయాణ సమయంలో వాహనదారులు అన్ని రకాల రోడ్డు భద్రత సూచనలు పాటించాలి. అన్ని ధృవీకరణపత్రాలను కల్గి ఉండాలని కారేపల్లి ఎస్సై ఎన్. రాజారాం అన్నారు. సింగరేణి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బుధవారం సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా వాహనదారులతో మాట్లాడుతూ వాహనాలపై రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ కార్డు, ఇన్సూరెన్స్‌తో పాటు హెల్మేట్ను తప్పనిసరిగా ధరించాలన్నారు. అదే విధంగా మోటార్సైకిల్ మీద ఇద్దరికంటే ఎక్కువ మంది ప్రయాణించకూడదన్నారు. అతిక్రమించిన వారిపై వాహన చట్టం ప్రకారం కేసులు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. తనిఖీలలో పోలీస్ సిబ్బంది భూక్య శంకర్, హోంగార్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీడీసీ చైర్మన్ గా సూర్యనారాయణ రెడ్డి

**-ఉత్తర్వులు జారీ చేసిన కేన్ కమిషనర్ జి. మల్సూర్**

**-మంత్రి పొంగులేటి సూచనల మేరకు నూతన కౌన్సిల్ ఏర్పాటు చేసినట్లు జీవోలో వెల్లడి**



**పాలేరు జనవరి29 ప్రజా జ్యోతి**

కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ చైర్మన్ గా కూసుమంచి మండలం ఈశ్వరమాదారం గ్రామానికి చెందిన యరబోలు సూర్యనారాయణ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు డైరెక్టర్ ఆఫ్ షుగర్ అండ్ కేన్ కమిషనర్ డాక్టర్ జి. మల్సూర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలోని మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కి నూతన కౌన్సిల్ ఏర్పాటు చేసినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామానికి చెందిన గుడిమళ్ల మధు, చెన్నారం గ్రామానికి చెందిన జోగుపర్తి కృష్ణారావులతో పాటు షుగర్ ఫ్యాక్టరీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వై. కోటయ్యను, డిప్యూటీ జనరల్ మేనేజర్ కె. అప్పారావులను సభ్యులుగా నియమించారు. ఈ కౌన్సిల్ రాబోవు మూడేళ్ల కాలం లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు కొనసాగుతుందని తెలిపారు. మంత్రి పొంగులేటి ఆశీస్సులతోనే తమకు ఈ పదవులు దక్కినట్లు యరబోలు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. చక్కెర కార్మాగారం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టండి

**-రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఎస్సై కూచిపూడి జగదీష్**




**తిరుమలాయపాలెం, జనవరి 29, ప్రజా జ్యోతి :**

రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని తిరుమలయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు.

బుధవారం మండల పరిధిలోని పిండిప్రోలు జాతీయ రహదారిపై రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తూ తిరుమలయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ ర్యాలీ నిర్వహించారు రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నా రు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం పిండిప్రోలు జాతీయ రహదారిపై ర్యాలీ చేస్తూ వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా వారో త్సవాలను ఏటా నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకె ళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూ డదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తిరుమలయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిండిప్రోలు గ్రామపంచాయతీ రికార్డులు పరిశీలన



**-డిపిఓ ఆశాలత. ఆకస్మిక తనిఖీ.**
**-గ్రామాలలో పారిశుద్ధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి.**
**-పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించిన డిపిఓ.**
**-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు న్యాన్యమైన భోజనం అందించాలి.**
**- మధ్యాహ్న భోజన పథకంలో నిర్లక్ష్యం వహించవద్దు.**



**తిరుమలాయపాలెం, జనవరి 29, ప్రజా జ్యోతి :**

జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామపంచాయతీ నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా ఆమె గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు దోమల నివారణకు చేపడుతున్న చర్యలు వంటివి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెగ్రిగేషన్ షెడ్, నర్సరీ లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతిరోజు గ్రామాలలో చెత్త సేకరణ జరగాలని వార్డుల వారిగా బ్లీచింగ్ పౌడర్స్ చల్లించాలని, కాలువలను ఎప్పటికప్పుడు పూడిక తీయించాలని పంచాయతీ కార్యదర్శి కి చెప్పారు. అనంతరం ఆమె ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసి నాణ్యతలను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలులో నిర్లక్ష్యం వహించొద్దని, నాణ్యతతో విద్యార్థులకు సరిపోను భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులకు ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. సిలబస్ ఎంతవరకు అయిందని పాఠాలు అర్థం అవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ ఆఫీసర్ పి సూర్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, పంచాయతీ కార్యదర్శి టి. రాము, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య అంశాల పై అవగాహన సదస్సు





**పెనుబల్లి, జనవరి 29, ప్రజాజ్యోతి:**

పెనుబల్లి మండల పరిధిలోని లింగగూడెం, పెనుబల్లి గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్ ఆధ్వర్యంలో డి ఎం సాంబశివరెడ్డి సారధ్యంలో లంకసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కిరణ్ కుమార్ అద్యక్షతన ఏఏయం లింగగూడెం పెనుబల్లి ఏజెన్సీ లలో బుధవారం ఆరోగ్య అంశాల పైన అరెంపుల సతీష్ కళాజాత, ఆటపాట, పల్లె సుద్దులు, కళారూపాల ద్వారా అవగాహన నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన శ్రద్ధ, మాతృ మరణాలు, పౌష్టికాహారం పై టీవీ క్యాన్సర్ సీజనల్ వ్యాధులు హెచ్ఐవి ఎయిడ్స్ పరిశుభ్రత లాంటి ఆరోగ్య అంశాల పైన పాటలతో గ్రామ ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ చింతా కిరణ్ కుమార్, హెచ్ ఈ ఓ శ్రీనివాస్, సూపర్వైజర్ నాగేశ్వరావు, కరిముల్లా, ఎమ్మెల్ హెచ్ పి కవిత, ఏఎన్ఎం శాంతమ్మ, కల్పన, కృష్ణకుమారి, ఆశా వర్కర్లు రమణ, స్వాతి, సామ్రాజ్యం, రాజేశ్వరి, శాంతకుమారి లక్ష్మి, తిరపతమ్మ మోటివేషన్ రాజేశ్వర్ కళాకారులు నరసింహారావు, చంద్రావు, సుబ్బు, గురవయ్య, రామ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించిన కురువెళ్ళ కృష్ణ



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

పేద విద్యార్థిని కూరపాటి సాయి లక్ష్మీ ప్రసన్న తండ్రి వెంకట జోగయ్య భారత్ యూనివర్సిటీ, చెన్నైలో బిటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న సాయి లక్ష్మీ ప్రసన్నకు శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షుడు, కురువెళ్ల చారిటబుల్ ఫౌండేషన్ పౌండర్ ,శ్రీ షిరిడి సాయిబాబా మందిరం ట్రస్ట్ ట్రెజరర్, కురువెళ్ళ కృష్ణ బుధవారం 5116/- ఆర్థిక సహాయం అందించరు.

# మౌని అమావాస్య సందర్బంగా శ్రీ స్థంభాద్రి సేవా సమితి వితరణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

శ్రీ స్థంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమములలో భాగంగా పుష్య బహుళ అమావాస్య (విశేషమైన మౌని అమావాస్య, చొల్లంగి అమావాస్య) సందర్బంగా స్థానిక పెద్దలు, దాల్ మిల్ యజమానులు, గో ప్రేమికులు, మార్కెట్ వ్యాపారులు, మిత్రులు, సేవా సమితి సభ్యుల దాతృత్వముతో రూ.61,000/-విలువ గల గో దాణా ను మరియు 2అంగన్వాడీ స్కూల్స్ లో స్టెయిన్లెస్ స్టీల్ వాటర్ ఫిల్టర్ లను వితరణ చేయడమైనది. స్థానిక గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల కీ, టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర మందిరం గోశాల కీ గో దాణా ను, మార్కెట్ పరిసర ప్రాంతంలో గల మాల మైసమ్మ అంగన్వాడీ స్కూల్ కు వేముల కృష్ణారావు సహకారముతో మరియు కీ. శే. పతంగె వెంకటేశ్వర్లు జ్ఞా. కుమార్తె శ్రీమతి శ్రీవేణి సహకారముతో శ్రీనివాస నగర్ లోని అంగన్వాడీ స్కూల్ - ఒకటి కీ దాతల పక్షనా సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహ రావు వితరణ చేయడమైనది. ఈ సేవా కార్యక్రమం లో తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, వంగవీటి నవీన్, గజ్జి సూర్యనారాయణ, సుంకర యెల్లారావు, మోతుకూరి భద్రయ్య, యిద్దెగాని నాగేశ్వరావు,వి . వి . సుబ్బారావు దాతలు దేవిశెట్టి బాబు, దేవరగట్ల శ్రీనివాసరావు, కటకం భాస్కర్, వేముల కృష్ణారావు, చల్లా రమేష్,ఇమ్మడిశెట్టి నారాయణ రావు,పెనుగొండ రామ్మోహనరావు తో పాటు గోశాల నిర్వాహకులు శ్రీ ఆరుట్ల శ్రీనివాసాచార్యులు, కేసా హనుమంతరావు పై సేవా కార్యక్రమం లలో పాల్గోన్నారు.

# శేషమ్మ మృతికి మట్టా నివాళి



**సత్తుపల్లి జనవరి29 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని సిద్ధారం గ్రామానికి చెందిన గొల్లమూడి శేషమ్మ ఆనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆమె మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,మట్టా చెన్నారావు,మహమ్మద్ కమల్ పాషా, గొల్లమూడి మధు, విజయ సారధి రెడ్డి, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నేషనల్ ఫోటోగ్రాఫర్ అవార్డు గ్రహీత "కొప్పుల గోపాల్"







**పెనుబల్లి, జనవరి 29, (ప్రజాజ్యోతి):**

పెనుబల్లి మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ సభ్యుడు పాతకారాయి గూడెం గ్రామానికి చెందిన కొప్పుల గోపాల్ ఈనెల 27, 28న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి గ్రామంలో నిర్వహించిన ఫోటో మరియు వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఫస్ట్ నేషనల్ వర్క్ షాప్ లో పాల్గొని గోల్డ్ మెడల్ మరియు మెమోరియల్ అవార్డులను కైవసం చేసుకున్నాడు. ఈ రెండు రోజుల వర్క్‌షాప్ నకు వివిధ జిల్లాల నుండి వందల సంఖ్యలో ఫోటోగ్రాఫర్‌లు హాజరయ్యారు. కానీ కొప్పుల గోపాల్ ప్రతిభ ముందు ఎవరూ తట్టుకోలేక పోయారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌లు కళపై నిపుణుల అంతర్దృష్టిని పొందడానికి అమూల్యమైన అవకాశాలను అందిస్తాయి. ప్రఖ్యాత ప్రొఫెషనల్స్ నేతృత్వంలో, ఈ సెషన్‌లు లైటింగ్ మరియు కంపోజిషన్ వంటి అవసరమైన వాటిని కవర్ చేస్తాయి, అదే సమయంలో వ్యక్తిగతీకరించిన అభిప్రాయాన్ని కూడా అందిస్తాయి. ఈ ప్రయోగాత్మక మార్గనిర్దేశం మెరుగుదల కోసం కొత్త పద్ధతులను త్వరగా నేర్చుకోవడంలో మాకు సహాయపడుతుంది. మార్గదర్శకత్వం మరియు ప్రత్యక్ష పరస్పర చర్య నైపుణ్యాలను మెరుగుపరచడమే కాకుండా ఫోటోగ్రఫీపై అవగాహనను మరింతగా పెంచుతాయి, ఇటువంటి వర్క్‌షాప్‌లు సృజనాత్మక ప్రయాణానికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తాయి అని అన్నారు. గోల్డ్ మెడల్ సాధించినటువంటి గోపాల్ ను పెనుబల్లి మండలం ఫోటోగ్రఫీ అసోసియేషన్ సన్మానం తో సత్కరించి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండలం అధ్యక్షులు మల్లెల సతీష్, ట్రెజరర్ పెద్దప్రోలు వరప్రసాద్, జిల్లెల్ల ప్రసాద్, గోదా శ్రీనివాసరావు, మిద్దె భాస్కర్ మొదలగు ఫోటోగ్రాఫర్ సభ్యులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి




**కారేపల్లి, జనవరి 29, ప్రజా జ్యోతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో భాగంగా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా రైతు భరోసా సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు మాత్రమే ఇవ్వాలని, వీటి మంజూరులో ఎటువంటి రాజకీయ జోక్యం ఉండరాదని సీపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సింగరేణి, కామేపల్లి సంయుక్త మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు గుగులోతు తేజ నాయక్ ఎన్ వి రాకేష్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కమిటీ పిలుపు మేరకు మాస్ లైన్ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ సెంటర్ నుంచి గాంధీ సెంటర్ అంబేద్కర్ సెంటర్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ కు ప్రతినిధి బృందం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు, అతినిరుపేదలైన ప్రజలకు నివాసం ఉండుటకు ఇండ్లులేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అటువంటి వారికి సహాయం చేస్తామని ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ ప్రజలకు హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరించిన తర్వాత,వాటి ప్రకారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి పథకాలను అర్హులకు చెందే విధంగా అధికారులు పర్యవేక్షణ చేయాలని వారు డిమాండ్ చేశారు.గ్రామ సభలలో అధికారులు కట్టుదిట్టమైన పద్ధతులలో నిర్వహించాలని, పైరవీకారులను గ్రామసభలలోకి రానివ్వకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన నిరుపేదలు ఉన్నప్పటికీని సంక్షేమ పథకాలను అధికారులు ఎంపిక చేయటంలో అవకతవకలు జరిగితే తక్షణమే వాటిని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు బిక్కసాని భాస్కర్, వడ్డే వెంకటేశ్వర్లు, పులకాని సత్తిరెడ్డి, వేములపల్లి వీరన్న, చల్లా రాజు, తాటి పాపారావు, గుమ్మడి సరోజిని, రావుల నాగేశ్వరరావు, కనకరాజు ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

